**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.22.10.2018.**

**చీటీపాట నగదును ఇవ్వకుండా మోసగించిన కేసులో నిందితునికి ఐదు వేలు జరిమాన**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.9/2016 సెక్షన్ 420, 406 ఐ.పి.సి. మరియు 76 ఆఫ్ చిట్‌ఫండ్ యాక్ట్** కేసులో నిందితుడైన పెనమలూరు మండలం, వణుకూరు గ్రామానికి చెందిన కొసనం కిరణ్ కుమార్(37)పై ది.22.10.2018న ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితునికి రూ.5,000 జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, కృష్ణలంక, బాలాజీనగర్‌కు చెందిన ఆవుల జయమ్మ అను అమె పై నిందితుని వద్ద చీటీలు వేయగా, కట్టిన చీటీల నగదును నిందితుడు తిరిగి చెల్లించకుడా మోసం చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై ఆవుల జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన పెనమలూరు మండలం, వణుకూరు గ్రామానికి చెందిన కొసనం కిరణ్ కుమార్(37)ని ది.12.02.2016న అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన పెనమలూరు మండలం, వణుకూరు గ్రామానికి చెందినకొసనం కిరణ్ కుమార్(37)పై కేసు నిరూపించ బడటంతో, ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ భూపాల్ రెడ్డి గారు, ఈ రోజు అనగా ది.22.10.2018న నిందితునికి రూ.5,000 జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున కుమారి సత్యవాణి గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో 12 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---